# వినియోగహక్కు

E-mail:
viniyogahakku@gmail.com

ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ
సెల్ - 9948774542

viniyogahakku
consumers news website
www. viniyogahakku.com

జూలై 2018 గుంటూరు


## దిగువ కోర్టుల్లో సిబ్బంది అవినీతిని అరికట్టేదెలా?

మన దేశంలో కార్య నిర్వాహక, శాసన,న్యాయ వ్యవస్థ ఈ మూడింంటిలో న్యాయ వ్యవస్థపట్ల ప్రజల్లో ఎంతో గౌరవం,నమ్మకం ఉంది.అందుకు కారణంన్యాయ వ్యవస్థలో 90 శాతం నిజాయితీ,నిబద్దత,ప్రతిభ కలిగి ఉన్న న్యాయమూర్తులు కారణంకాగా,50 శాతంగా ఉన్న నిజాయితీ పరులైన సిబ్బంది మరొక కారణం.మిగతా రెండు వ్యవస్థలపట్ల ప్రజల్లో నమ్మకం, గౌరవ భావం లేకపోవటానిక కారణం అందరికి తెలిసిందే.అయితే దిగువ కోర్టుల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దారితప్పిన న్యాయమూర్తులు,అధిక శాతంగా ఉన్న నీతితప్పిన సిబ్బందికారణంగా న్యాయవ్యవస్థ గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లుతోంది.అంర్గతంగా న్యాయవ్యవస్థకు ఎనలేని కీడు జరుగుతోంది.ఫలితంగా న్యాయం జరగాల్సినచోట అన్యాయం,అన్యాయాన్ని అరికట్టాల్సినచోట అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సందర్భంగా మొదటగా దిగువ స్థాయి కోర్టులలో (జిల్లా కోర్టువరకు) సిబ్బంది లీలలు ఒక రకంగ అకృత్యాలు పరిశీలిస్తే , న్యాయ వ్యవస్థలో తిష్ఠవేసిన అవినీతి నేరగాళ్ళ బారిన పడిన ఎందరో బాధితులు కస్ట,నస్టాలకు, అవమానాలకు గురవుతున్నారు.బాధితుల పక్షాన నిలబడి అక్రమాల నేరగాళ్ళను కట్టడి చేయాల్సిన భాద్యత కలిగిన న్యాయ వ్యవస్థలోని పరిపాలనాధికారులు ఏదో మత్తు ఆవహించి నిస్తేజంగా ఉండిపోతున్నారు.దాంతో న్యాయవ్యవస్థ పేరు చెవితేనే సామాన్య ప్రజలు హడలిపోతున్నారు.వేలాది రూపాయలు డబ్బు వెదజల్లితేగాని కాగితం కదలని పరిస్థితి నెలకొని ఉంది.న్యాయం పొందాలన్నా అన్యాయాన్ని ఎదుర్కోవాలన్నా గోతాలతో డబ్బు గుమ్మరించకపోతే కేసు అతీగతీ ఉండదు.కేసు రూపమే మారిపోతుంది.కొత్త రూపు సంతరించుకుంటుంది. చేయాల్సినపని చేసినందుకు ఒక రేటు చేయకూడని పని చేసినందుకు మరొక రేటు.ధరలపట్టి ప్రకారం బహిరంగంగా నిలదీసి లంచాలు వసులుచేసే లెక్కలేనితనం ఒక్క న్యాయశాఖలోనే కనపడుతుంది. దృవీకరించిన నకలు కొరకు నకలు దరఖాస్తుచేస్తే నిభంధనలకు అనుగుణంగా ఉన్న డాక్యుమెంట్లు ఇవ్వటానికి బెంచి గుమాస్తాకి 200 రూ॥లు నిభంధనలకు అనుగుణంగాలేనివి ఇవ్యటానికి 500 రూ॥లు అలాగే ప్రయివేట్ కాపి తీసుకోవాలంటే కేసులో పార్టి అయితే ఒక రేటు పార్టికాకపోతే ఇంకొక రేటు,న్యాయమూర్తి సెలవు రోజున విచారణ మొదలు కానివి సిబ్బందే వాయిదాలు వేస్తారు.పార్టి కోరిన తేదీకి వాయిదా తేదీఇస్తే వంద రూ॥లు.కేసు రికార్డు వరుస క్రమంలో లేకుండాచేసి వాటిని సరిచేస్తే 500 రూ॥లు,కేసు దాఖలు కాగానే ప్రాధమిక పరిశీలన చేసే సూపర్నంటుకి 300 రూ॥లు ,ఏ చిన్న

మిగతా 3వ పేజిలో

## సమాచార హక్కు వివాదంలో లోకాయుక్త సంస్థ కేసులో

### త్వరలో హైకోర్టు తీర్పు ?

సమాచార హక్కు చట్టానికి సంభంధించి సమాచారం అందించే విషయంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనరు (సిఐసి) , రాష్ట్ర ఉప-లోకాయుక్త ఇరువురు ఒకరికొకరు పరస్పర విరుద్ధ ఉత్తర్వులు జారీచేసారు.దానిపై లోకాయుక్త సంస్థ ప్రజా సమాచార అధికారి,అప్పీలేట్ అధికారి సమాచార కమీషనర్ ఆదేశాలపై 3 సంవత్సరాల క్రితం హైకోర్టుని ఆశ్రయించి నిలుపుదల ఉత్తర్వులు తెచ్చుకున్నారు.దానికి సంభంధించి త్వరలో హైకోర్టు తీర్పు వెలువరించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దానిపై ఒక విశ్లేషణ---లోకాయుక్త చట్టం క్రింద ఉప-లోకాయుక్త విచారణ జరిపిన రెండు కేసులకు సంభంధించి 5 అంశాలలో సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం క్రింద లోకాయుక్త సంస్థ ప్రజాసమాచార అధికారికి(పిఐఓ) ఒక దరఖాస్తు అందింది.ఒక అంశానికి సమాచారం ఇచ్చిన పిఐఓ మిగతా 4 అంశాల్లో రెండింటికి సంభంధించి అర్జిదారు కేసులో పార్టికాదని (3వ పార్టి) , కేసు ఇంకా పెండింగులో ఉన్నదని తిరస్కరించారు. మిగతా రెండు అంశాల్లో అర్జిదారు ఆ కేసులో పార్టి అయినాగాని కేసు ముగిసిపోయినాగాని సమాచార చట్టం క్రింద ఇవ్వటం కుదరదని తిరస్కరించారు.సమాచార చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కేసులో పార్టి అయి ఉండక్కరలేదు. పౌరులు ఎవరైనా సమాచారం పొందవచ్చు. కేంద్ర సమాచార కమీషన్ తీర్పు సి.ఐ.సి./ యస్.జి/ 003463/17972 ప్రకారం విచారణలో ఉండగా సమాచారం అందజేస్తే అది తదుపరి విచారణకు ఏ విధంగా ఆటంకం కలిగిస్తుందో తప్పని సరిగా వివరించాలి. కాని పి.ఐ.ఓ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అంతేకాక సుప్రీంకోర్టు తీర్పు ( 6454/2011) ప్రకారం దేశంలోని ప్రభుత్వ సంస్థలకు ఎలాంటి ప్రత్యేక విధివిధానాలు ఉన్నాగాని సహ చట్టం ద్వారా ఆ చట్ట నిభంధనలకు లోబడి సమాచారం ఇవ్వాలి.కేరళ హైకోర్టు తీర్పు రిట్ పిటిషన్ నంబరు 9265/2008 ప్రకారం నిర్ణయాలకు కారణాలు ఏమిటో ప్రభావానికి గురయ్యే వ్యక్తులకు తెలపాలి. కాబట్టి పి.ఐ.ఓ చెప్పిన అభ్యంతరం చెల్లదు. కాని పిఐఓ తిరస్కరించటంతో అర్జిదారు ఆ సంస్థలోని అప్పీలేట్ అధికారికి మొదటి

మిగతా 4వ పేజిలో

# గుంటూరు 4వ మెజిస్ట్రేట్ కోర్టులో అనుమతి లేకుండా కేసు బదిలీపై విచారణ ఎపుడు?

గుంటూరులోని 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, సిజెయం అనుమతి లేకుండా ఒక క్రిమినల్ కేసు బదిలీ చేసారు.దానిపై విజిలెన్స్ రిజిస్టారుకి బాధితుడు 6 నెలల క్రితం ఫిర్యాదు దాఖలు చేసారు.విచారణ ఏ స్థాయిలో ఉన్నదో తెలియాల్సిఉంది..వివరాల్లోకి వెళితే... 2011 సంIIలో భారత శిక్షాసృతి 499,500 సెక్సన్‌ల క్రింద గుంటూరులోని 4 వ మెజిస్ట్రేట్ కోర్టులో ఒక ప్రయివేట్ కేసు దాఖలు అయింది. అనేక లోపాలతో చట్టాన్ని దుర్వినియోగం చేనస్తా, కనీన సాక్ష్యాధారాలు, జూరిడిక్సన్ సైతంలేకుండా ఆషామషిగా దాఖలు చేసిన ఆ ప్రయివేట్ కేసు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సిసి.నంబరు 670/ 2012 గా ఎడ్మిట్ అయ్యింది..

దానిపై జూరిడిక్షన్, గురించి వివరిన్తూ , ఫిర్యాదు రద్దు చేయాల్సిందిగా కోరుతు పిటిషన్ ( క్రిమినల్ మిస్సెలియన్ పిటిషన్ నంబరు -3450/2014) దాఖలు అయింది. సహజంగా పోలీస్ స్టేషన్‌ల సరిహద్దుల విషయంలో సందిగ్ధం ఏర్పడి పొరపాటున వేరొక పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్టులో దాఖలుచేస్తే లేక ఏదైనా ప్రత్యేక పరిస్తితులలో పరిధిలో లేని కోర్టులో దాఖలుచేస్తే జూరిడిక్షనే లేదు కాబట్టి పరిధిఉన్న కోర్టుకి కేసు బదిలీపై పంపిస్తారు.కాని ఇక్కడ జరిగింది పొరపాటు కాదు. ఇతరత్రా కారణాలు సైతం ఏమి లేవు.ఏ కారణంగా పరిధిలేని ఆ కోర్టులో కేసు దాఖలు చేయాల్సి వచ్చిందో ఫిర్యాది వివరించలేదు.ఉద్దేశ్యపూర్వకంగా ఫిర్యాది పరిధిలేని కోర్టులో సిబ్బంది సహకారంతో కేసు దాఖలు చేసారు. అలాంటి పరిస్తితిలో కేసు డిస్మిస్‌చేసి , కోర్టు నమయం వృధాచేసినందు ఫిర్యాదుదారుపై చర్యలు చేపడితే మరొక పర్యాయం ఇలాంటి సంఘటనలు పునరావృతం కావు.కాని తద్విరుద్ధంగా పరిధిలేదని కోర్టువారు నిర్ధారించి పరిధిఉన్న నంభంధిత ఎక్సైజ్ కోర్టుకు కేసు బదిలీచేసన్తూ 16-7-2015 తేదీన ఉత్తర్వు జారీచేసి. రికార్డుని ఎక్సైజ్ కోర్టుకు పంపారు.అయితే 4వ కోర్టు ద్వారా బదిలీ అయిన కేసుని ఎక్సైజ్ కోర్టువారు నిచారణకు స్వీకరించలేదు. కేసు సెషన్సు కోర్టు వారి అనుమతితో మాత్రమే రావాలని నిర్ధారిన్తూ 14-8-2015 తేదీన మరల 4వ కోర్టుకి కేసు త్రిప్పి పంపారు.

క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 192(2) సెక్షన్ ప్రకారం ఛీఫ్ జూడిషియల్ మెజిస్ట్రేట్ (సెషన్సు కోర్టు) అనుమతితో మాత్రమే జూరిడిక్షన్ కలిగిఉన్న కోర్టుకు కేసు బదిలీ చేయాల్సి ఉంది.కాని తద్విరుద్ధంగా న్యాయమూర్తి రెండవ పర్యాయం సైతం అనుమతి లేకుండానే 20-7-2015 తేదీన నేరుగా ఎక్సైజ్ కోర్టుకు పంపారు..అందుకు ఒక హైకోర్టు తీర్పుని పేర్కొన్నారు. అయితే ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పులో ( 2006(3) ఏ.యల్.టి (సిఆర్ఐ) 123 ఏపి) సెషన్సు కోర్టు అనుమతి అవశరం లేదని చెప్పలేదు. అలాగే 192 సెక్షన్‌లోని నబ్ సెక్షన్(2) రద్దుచేయలేదు. వాస్తవానికి ఫిర్యాది ఉద్దేశ్యపూర్వకంగా జూరిడిక్షన్‌లేని కోర్టులో కేసు దాఖలుచేసి కోర్టు సమయం వృధాచేసినందుకు కేసు కొట్టివేసిఉంటే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేవి,.కాని తద్విరుద్ధంగా అనుమతి లేకుండా కేసు బదిలీచేసారని ఆ కేసులో బాధితుని ఆవేదనగా ఉంది.అసలు అనుమతి తీసుకోటానికి న్యాయమూర్తికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? సంబంధలేని హైకోర్టు తీర్పుని ఆసరాగా చేసుకుని అనుమతి తీసుకోకుండా బదిలీ చేయాల్సిన అవశరం ఏమిటి?అని బాధితుని ఆవేదన సమాధానంలేని ప్రశ్నగానే మిగిలిపోయింది. పరిశీలకుల మదిలో ఎన్నో చట్ట పరమైన సందేహాలకు వంతెనగా నిలిచిపోయింది. ఈ బదిలి విషయంలో బాధితుడు 23-12-2015 తేదీన హైకోర్టుకి చెందిన విజిలెన్స్ రిజిస్టార్‌కి వినతి పత్రం వంపారు.అయితే బదిలి అంశమై న్యాయపరమైన రెమిడి పొందమని విజిలెన్స్ రిజిస్టార్ 15-3-2016 తేదీన బాధితునికి సూచిస్తూ లేఖ రాసారు. అయితే కేసు బదిలికి సంభంధించి అనుమతి తీసుకోవటం ,రికార్డు సంభంధిత కోర్టుకు పంపటం అనేది జూడిషియల్ ఫంక్షన్ కాదు.. అది ఎడ్మినిస్ట్రేషన్ ఫంక్షన్. పరిపాలనా సంభంధ విధులలో లోపానికి లేక తప్పిదానికి సంభంధించి ఫిర్యాదు అందితే విజిలెన్స్ విచారణ జరపవచ్చు. వేలాది రూపాయలు ఖర్చుచేసి హైకోర్టుని ఆశ్రయించాల్సిన అవశరం లేదు. కాని విజిలెన్స్ అధికారులు న్యాయం చేకూర్చలేదు.దాంతో బాధితుడు కేంద్ర న్యాయశాఖ సలహా మేరకు ఒక ప్రమాణ పత్రం ద్వారా మరల డిసెంబరు 2017 విజిలెన్స రిజిస్టారుకి ఫిర్యాదు చేసారు.విచారణ ఏ స్ధాయిలో ఉన్నదో తెలియాల్సి ఉంది.

కాగా, ఈ పరువు నష్టం కేసు దాఖలు చేసిన ఫిర్యాది అయిన తోట వెంకటయ్య కేవలం బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశ్యంతోనేఅధికార, అనధికారులపై నిరాధార,తప్పుడు పిటిషన్లు దాఖలు చేనస్తున్నాడని నిర్ధారించి లోకాయుక్త సి.నంబరు 140/ 1995,1456/1996,1322/ 1997,1555/2002 త్రోసివుచ్చారు.అలాగే నిరాధార ఫిర్యాదులుగా నిర్ధారించి లోకాయుక్త సి.నంబరు 939/2008,141/ 2011,1357/2011 కేసులు లోకాయుక్త త్రోసిపుచ్చారు.ఇంకా వెంకటయ్యపై గుంటూరులోని మొబైల్ కోర్టులో సిసి,నంబరు 116/2011 క్రిమినల్ కేసు పెండింగులో ఉన్నది.మరో రెండు పోలీసు కేసులు 4వ మెజిస్ట్రేట్ కోర్టులో సిసి,నంబరు 243/2014, 78/2014 పెండింగులో ఉన్నాయి.అంతేకాక తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు ఐపిసి192 సెక్షన్ క్రింద విజయవాడలోని ఏసిబి కోర్టు సిసి.నంబరు 4/2005 కేసులో వెంకటయ్యపై 17-7-2009లో క్రిమినల్ కేసు పెట్టారు.మెజిస్ట్రేట్ కోర్టులో సిసి.నంబరు 979/2009 గా నమోదైన ఆ కేసులో వెంకటయ్యపై నేర నిర్ధారణ జరిగింది.మొదటి నేరంగా పరిగణించి పిఓ. చట్టం క్రింద విడుదల చేసారు.

# విజయవాడలోని 3వ మెజిస్ట్రేట్ కోర్టు సిబ్బందిపై విచారణ ముగిసేదెపుడు?

విజయవాడలోని 3వ ఎ .సి.యం యం కోర్టులో సిబ్బందిపై శాఖాపరమైన విచారణ జరుగుతోంది. వివరాల్లోకి వెళితే...... తప్పు సాక్ష్యం చెప్పినందుకు విజయవాడలోని ఏసిబి కోర్టువారు సిసి.నంబరు 4/2005 కేసులో 17-7-2009 తేదీన తోట వెంకటయ్య (గుంటూరు) అనే వ్యక్తిపై విజయవాడలోని 3వ అదనపు ప్రధాన మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేసారు ఏసిబి కోర్టువారు దాఖలు చేసిన సిసి.నంబరు.979/2009 కేసులో వెంకటయ్య నేరం చేసినట్లు నిర్ధారించి , మొదటి నేరం క్రింద పిఓ చట్టం క్రింద విడుదల చేస్తూ 21-11-2012 తేదీన మెజిస్ట్రేట్ కోర్టువారు ఉత్తర్వు జారీచేసారు. అంతేకాక 2 సంవత్సరాలు సత్ ప్రవర్తనతో ఉంటానని బాండు రాసిఇచ్చి గుంటూరులోని ప్రొబేషన్ అధికారి వారి పర్యవేక్షణలో ఉండాలని ఉత్తర్వు జారీచేసారు. ఆ మేరకు సూపర్విజింగు ఉత్తర్వు( యస్.ఓ) జారీచేసారు.సదరు ఆర్డరు కాపి తీసుకుని 14 రోజులలో గుంటూరులోని ప్రొబేషన్ అధికారి వారిని స్వయంగ కలిసి బాండ్ రాసిఇచ్చి, షరతుల ప్రకారం పిఓ వారి పర్యవేక్షణలో ఉండాల్సిందిగ ఆదేశించారు. ఆ మేరకు యస్ ఓ కాపి ముట్టినట్టు వెంకటయ్యతో సంతకం సైతం తీసుకన్నారు.

అయితే వెంకటయ్య కోర్టు ఆదేశాలు అమలు జరపలేదు,ఎలాంటి బాండ్ రాసిఇవ్వలేదు. ఆ మేరకు గుంటూరులోని ప్రొబేషన్ అధికారి 23-1-2016 తేదిన వెంకటయ్య బాధితురాలు ఒకరికి వ్రాతపూర్వకంగా తెలియజేసారు ...ఈ విషయంలో దాఖలైన వినతి పత్రంపై సంభంధిత మెజిస్ట్రేట్ కోర్టు అధికారులు విజయవాడలోని జిల్లా న్యాయమూర్తికి వివరణ ఇస్తూ ఆ కేసులో తాము అసలు సూపర్వేజింగ ఉత్తర్వు జారీచేయలేదని 26-3-2016 తేదీన వ్రాతపూర్వకంగా తెలియజేసారు.

కాగా ,2-11-2012 తేదీన సిసి.నంబరు.979/2009 కేసుకి సంభంధించి పత్రాలు పంపవలసినదిగా కోరుతూ ఒకరు విజయవాడలోని 2వ జిల్లా కోర్టులోని ప్రజా సమాచార అధికారికి (పిఐఒ) దరఖాస్తు చేసారు సదరు . దరఖాస్తుని 1-12-2012 తేదీన 3వ అదనవు ప్రధాన మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టుకి పంపారు. మెజిస్ట్రేట్ కోర్టు అధికారులు 5-12-2012 తేదీన సమాచార పత్రాలు (సర్టిఫైడ్ కాపీలు) 2వ జిల్లా కోర్టుకి పంపారు. వాటిని 2వ జిల్లా కోర్టు పిఐఓ 26-12-2012 తేదీన అర్జిదారుకు పంపారు. డిస్ నంబరు 5852/26-12-2012 అయి ఉన్నది.అసలు సూపర్వేజింగె ఉత్తర్వు జారీచేయలేదని మెజిస్ట్రేట్ కోర్టు అధికారులు చెప్పింది నిజం కాదు .అదే నిజమైతే సమాచార చట్టం క్రింద అర్జిదారుకు ట్రూ కాపి 2 వ జిల్లా కోర్టు ద్వారా ఎలా పంపారు.?

సహజంగా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సైతం సూపర్వేజింగె ఉత్తర్వు యొక్క ఆఫీసు కాపి ( ఓసి) గల్లంతు అయ్యే అవకాశం ఉంది. కాని అక్కడ జరిగింది నిర్లక్ష్యం కాదు. కేవలం ఉత్తర్వు కాపి చౌర్యం మాత్రమే.ఎలాగంటే నిజంగా ఉత్తర్వు ఆఫీసు కాపి పోయిఉంటే ఆ విషయం నిందితుడైన వెంకటయ్యకు తెలియదు. సిబ్బంది చెప్పరు. అందువలన కోర్టు ఉత్తర్వు వెంకటయ్య తప్పనిసరిగా అమలుజరిపి ఉండేవాడు.. కాని సిబ్బంది, వెంకటయ్య కలిసి ఉమ్మడిగా రికార్డులలోనుండి సూపర్వేజింగె ఉత్తర్వు యొక్క ఓసి మాయం చేసారు. అందువలన నిర్భయంగా వెంకటయ్య కోర్టు ఆదేశాలు ధిక్కరించాడని అభిప్రాయం.వ్యక్తపరుస్తూ అర్జిదారు హైకోర్టులోని విజిలెన్స్ రిజిస్ట్రార్‌కి ఫిర్యాదు చేసారు.దానిపై విచారణ జరిపి తీసుకున్న చర్యల నివేదిక(ఏటిఆర్) పంపాల్సిందిగా విజయవాడలోని జిల్లా న్యాయమూర్తికి విజిలెన్స్ రిజిస్ట్రార్ లేఖ రాసారు.ఆ ఫిర్యాదు విచారణ ఏస్థాయిలో ఉందో తెలియజేయమని అర్జిదారు సమాచార హక్కు చట్టం క్రింద దాఖలు చేసిన దరఖాస్తుపై మొదటి అప్పీలు అధికారి అయిన హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వారం రోజుల్లో సమాచారం అందజేయమని విజయవాడలోని 2వ జిల్లా కోర్టు ప్రజా సమాచార అధికారిని 2016 అక్టోబరు 6 తేదీన ఆదేశించారు. ఆ తదుపరి ఈ సంవత్సరం మార్చిలో సైతం విచారణ ఇంకా పెండింగులో ఉన్నదని మచిలీపట్నంలోని జిల్లా కోర్టు సమాచార అధికారి తెలియజేసారు.ఐ సమాచార చట్టం క్రింద సూపర్విజింగు ఆర్డరు కాపి అర్జిదారుకు పంపి తద్విరుద్ధంగా అసలు యస్ ఓ జారీచేయలేదని జిల్లా న్యాయమూర్తికి ఎందుకు రాసారో అసలు అక్కడ ఏమి జరిగిందో విచారణ పూర్తిఅయి సమాచారం లభిస్తేగాని తెలీదు..

# దిగువ కోర్టుల్లో....

1వ పేజి తరువాయి

సమాచారం అడిగినా రికార్డు చూసి చెప్పినందుకు 100 రూ॥లు ,సాక్ష్యం నమోదు చేసిన తదువరి సంతకం చేయించిన అటెండర్‌కి 100 రూ॥లు,అసలు ఏ చిన్న పనిఅయినాగాని లంచం ఇవ్వకుండా చేయించుకోగలిగితే అతనికి పరమవీరచక్ర బిరుదు ఇవ్వవచ్చు.మచ్చుకి కొన్ని ఉదాహరణలు పరిశీలిస్తే...నేరనిర్ధారణ జరిగి ఒక నేరస్తుడు మొదటి నేరం క్రింద ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం క్రింద జైలుకి వెళ్ళకుండా విడుదల అయ్యారు.ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణలో ఉండాలని న్యాయమూర్తి జారీచేసిన సూపర్విజన్ ఆర్డర్ కాపిని సిబ్బందికి లంచం ఇచ్చి రికార్డులనుండి మాయం చేయించి కోర్టు ఆదేశాలు ఉల్లంఘించారు.ఈ ఘనకార్యానికి కారకులైన కోర్టు సిబ్బందిపై ఫిర్యాదు దాఖలై 3 సంవత్సరాలు అయినాగాని విచారణ పూర్తికాలేదు.యుగాంతానికి కూడా పూర్తికాదు.అలాగే మరో కేసులో మెజిస్ట్రేట్ కోర్టు సూపర్నెంటు లంచం తీసుకుని జురిడిక్షన్ లేకపోయినాగాని ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా ఎడ్మిట్ చేయించారు.దానిపై శాఖాపరమైన విచారణ జరిగి సంవత్సరం దాటినాగాని ఏ చర్య తీసుకున్నారో ఆ సృష్టికర్తకి సైతం తెలీదు.అలాగే మరో సంఘటనలో నకలు దరఖాస్తులో కోరిన డాక్యుమెంట్లు ఇవ్వటానికి తాంబూలం ఇవ్వనికారణంగా ఒక బెంచి గుమాస్తా 3 పర్యాయాలు సిపి తిరస్కరించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినాగాని ప్రయోజనం లేదు.దాంతో బాధితుడు వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి న్యాయం పొందారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ,కోర్టుల కార్యాలయాలలో సిసి కెమెరాలు అమరిస్తే ప్రయోజనం ఉండవచ్చు.

# సమాచార హక్కు.....

1వ పేజి తరువాయి

అప్పీలు చేసినాగాని ప్రయోజనం లేకపోయింది. దాంతో అర్జిదారు రాష్ట్ర సమాచార కమీషన్‌కి రెండవ అప్పీలు చేసారు.కేసు ప్రధాన సమాచార కమీషన్ (సిఐసి) వద్దకు విచారణకు వచ్చింది.రెండు అంశాలకు 10 రోజుల్లో అర్జిదారుకు సమాచారం ఇవ్వాల్సిందిగా లోకాయుక్తసంస్థ పిఐఓని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీచేసారు.అయితే ఒక అంశానికి మాత్రమే సమాచారం ఇవ్వాలని రెండో అంశానికి ఇవ్వొద్దని తన సంస్థ పిఐఓ ని ఆదేనస్తూ ఉప-లోకాయుక్త ఉత్తర్వు జారీచేసారు సమాచార చట్టంలోని సెక్షన్ 19 (7) ప్రకారం సమాచార కమీషనరు ఆదేశాలకు అందరు కట్టుబడి ఉండాలి.కాని.ఇలా సిఐసి, ఉప-లోకాయుక్త పరస్పర విరుద్ధ ఉత్తర్వులు జారీచేయటంతో ఆ సంస్థ పిఐఓ ఉప-లోకాయుక్త ఆదేశాలను గౌరవిస్తూ ,వెంటనే అమలు జరిపి,సిఐసి ఉత్తర్వులను తిరస్కరిస్తూ , సిఐసి చెప్పిన,బ్రహ్మతేవుడు చెప్పినాగాని సమాచారం ఇచ్చేదిలేదని అర్జిదారుకి వ్రాతపూర్వకంగా తెలియజేసారు.దానిపై చట్టపరమైన అంశాలు పరిశీలిస్తే.....రాష్ట్ర సమాచార కమీషను, ఉప-లోకాయుక్త సంస్థ రెండు వేర్వేరు చట్టాల క్రింద ఏర్పడిన రాజ్యాంగ బద్ధ సంస్థలు.అర్ధ న్యాయస్థానాలు. సివిల్ కోర్టులకు ఉండే అధికారాలు ఉంటాయి.ఈ రెండు సంస్థల అధికారాలు, పరిధిలు ఆయా చట్టాలలో స్పష్టంగానే ఉన్నాయి.అయితే అప్పటి ఉప-లోకాయుక్త సమాచార చట్ట వివాదంలో తన పరిధిని అతిక్రమించారు..తద్వారా చట్ట ఉల్లంఘనకు పాల్పడటమే కాకుండా వేరొక రాజ్యాంగబద్ధ సంస్థని అగౌరవపరచి,ఆ సంస్థ ఆదేశాలను పిఐఓ ధిక్కరించేలా చేసారు.సమాచార వివాదంలో ఉపలోకాయుక్త పార్టీ కాదు.సిఐసి ఆదేశాలు జారీచేసింది పిఐఓ కిమాత్రమే. ఉపలోకాయుక్తకు కాదు.సిఐసి పిఐఓ కి ఆదేశాలు జారీచేస్తే తనకి సంభంధం లేకపోయినాగాని జోక్యం చేసుకుని సిఐసి ఆదేశాలకు విరుద్ధంగా పిఐఓ కి ఉత్తర్వు జారీచేయటమనేది చట్టపరంగా చెల్లుబాటుకాదు.లోకాయుక్త చట్ట పరిధిలోకివచ్చే వ్యక్తులు (పబ్లిక్ సర్వెంట్స్), అంశాలపై మాత్రమే లోకాయుక్త లేక ఉపలోకాయుక్త విచారణ జరిపి ఏవైనా ఉత్తర్వులు జారీచేయటానికి అధికారం ఉంటుంది.అయితే రాష్ట్ర సమాచార కమీషన్ కార్యాలయం కాని, సిఐసి గాని లోకాయుక్త చట్ట పరిధిలోకి రారు.అంతేకాక సిఐసిపై ఉపలోకాయుక్త వద్ద ఎలాంటి కేసు పెండింగులో లేదు.అలాంటి పరిస్తితిలో ఏ అధికారంతో సిఐసి ఆతేశాలకు విరుద్ధంగా ఉత్తర్వు జారీచేసారు'? అంతేకాక లోకాయుక్త నిభంధనావళి 1984 లోని సెక్షన్ 15 (ఏ) ప్రకారం ఒక పర్యాయం కేసు ముగిసిపోయి పాత రికార్డుల గదికి చేరినాక ఉప లోకాయుక్తకి ఆ గదిలోకి కాలెట్టటానికి కేసులో వేలెట్టటానికి( రివ్యూ) అధికారం లేదు.కాని ముగిసిపోయి పాత రికార్డుల్లోకి చేరిన పత్రాలపై సంపూర్ణ అధికారం సమాచార చట్టం క్రింద పిఐఓకి ఉంటుంది.అందువలన సిఐసి ఆదేశాల మేరకు పిఐఓ సమాచారం ఇస్తే సరిపోయేది.ఒకవేళ ఇవ్వొద్దనుకుంటే పిఐఓ హైకోర్టుని ఆశ్రయించి సిఐసి ఆదేశాల అమలు నిలిపివేస్తూ స్టే ఉత్తర్వులు తెచ్చుకోవచ్చు.అలాంటి రాజమార్గాన్ని వదిలేసి పిఐఓ ఉపలోకాయుక్త అనుమతి కోరటం (ఇలా చేయటం సమాచార చట్టం సెక్షన్23 కి విరుద్ధం).ఆయన తిరస్కరించటం జరిగింది.ఇపుడు సమాచార చట్టం క్రింద సిఐసి పిఐఓకి మాత్రమే ఆదేశాలు జారీ చేసింది.కాబట్టి ఆదేశాల అమలు భాధ్యత పిఐఓ కే ఉంటుంది.ఉప లోకాయుక్త విరుద్ధ ఉత్తర్వులతో సిఐసికి సంభంధం లేదు. పట్టించుకోవాల్సిన అవసరంలేదు.తన ఆదేశాలు అమలు జరపనందుకు , తిరస్కరించినందుకు సిఐసి నేరుగా పిఐఓ కి సెక్షన్ 20 (1,2) క్రింద జరిమానా విధించవచ్చు. శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేసే అధికారం సైతం ఉంది.సిఐసి చర్యలకు ఉపక్రమిస్తే బలయ్యేది పిఐఓ మాత్రమే. ఆ విషయం పిఐఓ కితెలుసు. ఉపలోకాయుక్తకి తెలుసు.మరో రకంగా సమాచారం ఇవ్వకపోతే పిఐఓ కి జరిమానా విధించవచ్చు.అంటే ఇక్కడ సమాచారం నిరాకరించింది, అడ్డుపడింది పిఐఓ కాదు.ఉప లోకాయుక్త కాబట్టి జరిమానా ఉపలోకాయుక్తకు విధించే అవకాశం ఉంది.అయితే దీనిపై కోర్టుల తీర్పులు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించాల్సి ఉంది.

కాగా, పిఐఓ పై సిఐసి చర్యలు చేపడితే అపుడు ఉప లోకాయుక్త ఉత్తర్వులు సిఐసి ధిక్కరించినట్లు అవుతుంది.అపుడు ఉపలోకాయుక్త ఆదేశాలు నిర్వీర్యం అవుతాయి.ఏవైనా ఉత్తర్వులు జారీ చేసేటపుడు పరిధిలు, తదుపరి జరిగే పరిణామాలు అధ్యయనంచేసి జారీ చేయాలి.కాని ఉపలోకాయుక్త నిరుపయోగ, వివాదాస్పద ఉత్తర్వు జారీచేసి రెండు చట్టబద్ధ సంస్థల మధ్య చట్టపరమైన ఘర్షణకు దారితీసారు.అయితే తమ సంస్థ విచారణలో పార్టీకాని 3వ పార్టీకి లోకాయుక్త నిభంధనల ప్రకారం సమాచారం తిరస్కరించిన పిఐఓ, ఉపలోకాయుక్త అర్జిదారు కోరిన 5 అంశాలకుగాను ఒక అంశానికి ఎలా సమాచారం ఇచ్చారు.?ఒక అంశానికి సమాచారం ఇచ్చి మిగతా 4 అంశాలకు తిరస్కరించటంలో మర్మం ఏమిటి.? అంతేకాక మొదటి అప్పీలు నంబరు 1/ 2013 తేదీ 4-2-2013 అనేక కేసులకు సంభంధించి సమాచార చట్టం క్రింద ఆయా కేసుల్లో పార్టీ కాకపోయినాగాని 3వ పార్టీ అయిన ఒక అర్జిదారుకి సమాచారం , పత్రాలు నిరభ్యరంతంగా ఇచ్చారు.అలా ఇవ్వకపోవటం సమాచార చట్టానికి విరుద్ధమని లోకాయుక్త సంస్థలోని అప్పీలు అధికారి ఉత్తర్వు జారీచేసి సమాచారం ఇవ్వాల్సిందిగా పిఐఓ ని ఆదేశించారు.

కాగా ,ఈ రెండు కేసుల్లో సమాచారం నిరాకరించటానికి కారణం ఏమిటి? అర్జిదారు సమాచారం కోరిన ఆ రెండు కేసుల్లో లోకాయుక్త సంస్థ పెద్దలు యధేచ్ఛగా అధికార దుర్వినియోగాని పాల్పడ్డారు,చట్ట పరిధి అధిక్రమించారు..ఫలితంగా చట్టం ఒక కేసులో నిర్వీర్యంకాగా, వేరొక కేసులో దుర్వినియోగం అయింది. ఇపుడు ఆ రెండు కేసులకు సంభంధించి అర్జిదారు కోరిన ప్రకారం మొత్తం సమాచారం అందజేస్తే, అధికార దుర్వినియోగం, చట్టఉల్లంఘన రుజువుతుంది. అపుడు సెక్షన్ 17(1) క్రింద రక్షణ లభించదు.అందువలన సమాచారం నిరాకరించారు.

కాగా, లోకాయుక్త అధికారులు హైకోర్టుని ఆశ్రయించి క్వాష్ పిటిషన్ దాఖలుచేసి,స్టే ఉత్తర్వులు తెచ్చుకున్నారు. సహజంగా లోకాయుక్త ఆదేశాలపై పబ్లిక్ సర్వెంట్లు హైకోర్టుని ఆశ్రయిస్తారు.కాని అందుకు భిన్నంగా ఒక సాధారణ సమాచార హక్కు దరఖాస్తుదారుని కారణంగా లోకాయుక్త సంస్థ హైకోర్టుని శరణు వేడింది.సిఐసి ఆదేశాలకు వ్యతిరేకంగా ఉపలోకాయుక్తఉత్తర్వు జారీచేయటం తద్వారా పిఐఓ సమాచారం తిరస్కరించటం యొక్క చట్టబద్ధతపై హైకోర్టు తీర్పు వెలువరిస్తుందని అర్జిదారు ఆశాభావం వ్యక్తపరిచారు.